ఎమ్మెల్యే కృషితో రూ.కోటి నిధులు మంజూరు

మాట్లాడుతున్న మండలాల అధ్యక్షులు

చేగుంట, జనవరి 8: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో చేగుంట, నార్సింగి మండలాలకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మైలరాం బాబు, మాజీ జడ్పీటీసీలు ముదాం శ్రీనివాస్, బాణపురం కృష్ణారెడ్డి తెలిపారు. నార్సింగి, చేగుంటలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడారు. నార్సింగి మండల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణానికి పట్టణానికి రూ.10 లక్షలు, నర్సంపల్లికి రూ.5 లక్షలు, నర్సంపల్లి పెద్దతండాకు రూ.5 లక్షలు, వల్లూర్‌కు రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. చేగుంట మండలంలోని సీసీ రోడ్లకు పోలంపల్లికి రూ.5 లక్షలు, బీ కొండపూర్‌కు రూ.15 లక్షలు, జెత్రాం తండాకు రూ.5 లక్షలు, సోమ్లా తండాకు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఇబ్రహీంపూర్, జెత్రాం తండా గ్రామ పంచాయతీ భవనాలకు రూ.40 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రారంభం

పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతీ స్వామి

అల్లాదుర్గం, జనవరి 8: అల్లాదుర్గంలోని వేంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) వేడుకలు బుధవారం మొదటి రోజు వైభవంగా ప్రారంభమయ్యాయి. పూజారి శిలాంకోట ప్రవీణ్ శర్మ నేతృత్వంలో మూడు రోజులు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరయ్యారు. తెల్లవారు జామున గణపతి పూజ, పుణ్యాహ వాచనం, అంకురార్పణం, ధ్వజరోహణం, సుదర్శన హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరయ్యారు. అనంతరం అన్నదానం చేశారు.

బీవీఆర్ఐటీలో విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో పోటీలు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే

నర్సాపూర్, జనవరి 8: బీవీఆర్ఐటీ కళాశాల విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో-2025 పోటీలకు ఆతిథ్యమిస్తున్నదని డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులను కాంక్రీట్ కానోల రూపకల్పన, నిర్మాణం, రేసింగ్ కోసం ఒక వేదికపైకి తీసుకొస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 16కు పైగా బృందాలు పాల్గొంటాయని తెలిపారు. పోటీలు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి విష్ణురాజు గారి విజన్ ఆధారంగా జరుగుతున్నవన్నారు. కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డా.ఎస్.కృష్ణరావు, అన్ని విభాగాల హెచ్‌వోడీలు, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

మహిళలు పోషకాహారం తీసుకోవాలి

చిలిపిచెడ్, జనవరి 8: మండలంలోని చండూర్ గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించి గర్భిణులకు సీమంతం చేశారు. గ్రామాల్లో చిన్నారులకు పోషణ లోప నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లోని గ్రామస్తులతో, మహిళలతో ఎలాంటి పోషకాహారం అందించాలని దానిపై సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్లు శికళ,యాదమ్మ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశవర్కర్ యాదమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండగపూట కార్మికులు పస్తులుండే పరిస్థితి

- బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం



మాట్లాడుతున్న బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం

శివ్వంపేట, జనవరి 8: జిల్లాలో అన్ని పంచాయతీల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులు జీతాలు రాక పండుగ పూట పస్తులుండే పరిస్థితి నెలకొన్నదని బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న కార్మికులకు నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంచితే పూట ఎలా గడుస్తుదని ప్రభుత్వంపై మండిపడ్డారు. సంక్రాంతి లోపు ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్‌టీయూ పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

పంచాయతీ సిబ్బందిని వేతనాలు పెంచాలి: సీఐటీయూ

గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు. 10వ తేదీ తరువాత నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి శంకర్, బాల కృష్ణ, వసంత, స్వామి, అశోక్, వీరస్వామి, సిద్దమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణపై కళా జాత

నిజాంపేట, జనవరి 8: మత్తు పదార్థాల నియంత్రణ, రోడ్డు భద్రత నియమాలపై కళాసారధి బృందం బుధవారం కళాజాత నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు, రోడ్డు నియమాలను ప్రజలకు అర్థమయ్యేలా ఆటపాటలతో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★I, KATTA KRISHNA PRATYUSH VARMA, S/o. K.Rama Krishna Varma, R/o. H.No. 21/A, Doyens Township, Serilingampally. I Lost Original SSC Marks Memo with Roll No: 1241129296 while travelling. If found, Call: 9515760237.

NT-326942

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జాతీయస్థాయి శిక్షణకు శేరిపల్లి ఉపాధ్యాయుడు

చేగుంట, జనవరి 8: జాతీయ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ శిక్షణకు నార్సింగి మండలం శేరిపల్లి జడ్పీహెచ్ఎస్ భౌతికశాస్త్ర టీచర్ తౌడబోయిన తిరుపతి ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 28వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు.

బాల్య స్నేహితుల ఆర్థిక సాయం

నిజాంపేట, జనవరి 8: నిజాంపేట జడ్పీహెచ్ఎస్‌లో 1995-96 బ్యాచ్‌కు చెందిన చంద్రం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుడి బాల్య స్నేహితులు కొండేరి ప్రభాకర్, వెంకట్‌గౌడ్, బాగులు, బాలయ్య, నర్సింహులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

మెదక్ మున్సిపాలిటీ: కలెక్టర్‌ను కలిసిన జాతీయ టీబీ బృందం

అల్లాదుర్గం: క్షయ వ్యాధిపై వివరాలు సేకరిస్తున్న కేంద్ర బృందం

- **జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేయాలి**
- **కలెక్టర్ రాహుల్‌రాజ్**

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 8: జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ జాతీయ టీబీ సభ్యులు డాక్టర్ సంజీవ్ చౌహన్, అభిషేక్, విష్ణు, రాజేశ్వరిల బృందానికి కోరారు. బుధవారం జిల్లాలోని అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన టీబీ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్‌తో కలిసి పర్యటించారు. ప్రజలకు టీబీపై కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో టీబీ నివారణకు చేపడుతున్న చర్యలను వివరించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా డెంగీ, మలేరియా నివారణకు డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దవాఖానలో టీబీ నాట్ సెంటర్‌ను పరిశీలించారు. వారి వెంట జిల్లా టీబీ అధికారి నవీన్, అల్లాదుర్గం మండల వైద్యాధికారి సారిక తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో గల 60 వేల సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతిలో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఎస్ గౌలిదొడ్డి, అలుగనూరు సీవోఈలో 9వ తరగతి, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఎస్ ఖమ్మం, పరిగి ఎస్

సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఈవోఈలలో 8వ తరగతిలో, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మాల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ప్రవేశ పరీక్షకు (ఇంగ్లిష్ మీడియం) మెదక్ జిల్లా నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే ఫిబ్రవరి 1వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కాంపుల ఏర్పాటు

అల్లాదుర్గం, జనవరి 8: దేశంలో క్షయ వ్యాధి నిర్మూలనకు క్యాంపులు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం బృందం తెలిపింది. ప్రాణాంతకమైన క్షయ వ్యాధిని దేశంలో వంద శాతం నిర్మూలించేందుకు ప్రభుత్వం వంద రోజుల క్యాంపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నది. బుధవారం ముప్పారంలో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి శిబిరాన్ని కేంద్ర బృందం పరిశీలించింది. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం, రోగులతో బృందం సభ్యులు కలిసి వివరాలు తెలుసుకున్నారు. బృందం సభ్యులు డాక్టర్ సందీప్ చౌహాన్, అభిషేక్ మాట్లాడుతూ ఎవరికైనా విపరీతంగా దగ్గు వస్తే టెస్టులు చేసి అవసరమైన మందులు ఇవ్వనున్నట్లు తెలిపింది. పోలియో వ్యాధిని నివారించినట్లు, క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైద్యులు సారిక, సంధ్య, బృందం సభ్యులు రాజేశ్వరి, విష్ణు, ఆరోగ్య బృందం పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

మెదక్ అర్బన్, జనవరి 8: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లోని ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా సంచార చేపల విక్రయ వాహనాన్ని నార్సింగి మండలంలోని కల్యాణికి అందజేశారు. మహిళలకు మంచి ఆదాయం వచ్చి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడాలని తెలిపారు. మహిళలకు ఇందిరా మహిళ శక్తి, పథకంలో మీసేవ, పౌల్ట్రీ నాటుకోళ్లు పెంపకం, క్యాంటీన్లు, ఇతర 20 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఉల్లాసం

ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆటలు ప్రారంభిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

ట్యాబ్‌లను అందిస్తున్న జిల్లా ఎస్పీ

మెదక్ అర్బన్, జనవరి 8: ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ మాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో దిగాలన్నారు. డీఎస్పీ, సీఐ, ఎస్సై, కానిస్టేబుల్, హోంగార్డు ఇలా హోదాలను పక్కన పెట్టి తమ జట్టును గెలిపించుకునేందుకు కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో కబడ్డీ, వాలీబాల్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, షటిల్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహించారు.

సాక్షుల వాంగ్మూలంలో పారదర్శకత

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ స్టేషన్లకు అందించిన ట్యాబ్‌ల ద్వారా ఇంటర్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ పోర్టల్ నందు ఏడేండ్లు అంతకంటే ఎక్కువ శిక్ష గల నేరాలకు సంబంధించిన నేర స్థలాలను, సాక్షుల వాంగ్మూలాలను, ప్రాపర్టీ కేసుల్లో ప్రాపర్టీ సీజ్ చేసేట పంచనామాలను వీడియో, ఫొటోలో రూపంలో అప్‌లోడ్ చేయడంతో శిక్ష పడడంలో ఉపయోగపడుతుందన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్‌డీఎస్పీ రంగనాయక్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

ప్రతిజ్ఞ చేయిస్తున్న మాట్లాడుతున్న ఏఎస్పీ మహేందర్

చిలిపిచెడ్: టీజీవీ బ్యాంకు వద్ద అవగాహన కల్పిస్తున్న ఎస్సై

- **సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**
- **ఏఎస్పీ మహేందర్**

మెదక్ రూరల్/మెదక్ అర్బన్, జనవరి 8: మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఏఎస్పీ మహేందర్ అన్నారు బుధవారం మెదక్ మండలంలోని గీతా ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు షీటీమ్స్ ఏర్పాటుచేశామన్నారు. మహిళలు విద్యార్థినులు ఈవ్ టీజింగ్‌కు గురైతే షీ టీం వెంటనే స్పందిస్తుందని, ప్రతి మహిళ, విద్యార్థిని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబర్‌కు గానీ, 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై మురళి, ప్రిన్సిపాల్ మాధవి రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చట్టాల గురించి అవగాహన

మండలంలోని మంబోజిపల్లి పంచాయతీ గ్రామసభలో కమ్యూనిటీ సభ్యులు, మహిళలకు చట్టాలు, బేటీ బచావో బేటీ పడావోపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ రమేశ్, కార్యదర్శి నగేశ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఆంజనేయులు, సత్తయ్య ఉన్నారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, జనవరి 8: మండలంలోని రైతులు, బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నర్సింహులు, బ్యాంకు మేనేజర్ చంపాలాల్ సూచించారు. బుధవారం మండలంలోని చిట్కుల్‌లో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద ఎస్సై ఆధ్వర్యంలో డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రైతులు, బ్యాంకు ఖాతాదారుల సమాచారం సేకరించి, సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారన్నారు. తప్పుడు సమాచారం వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై మిస్బోద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దామోదర్

నర్సాపూర్, జనవరి 8: నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎం.శైలజ, కె.పవన్ రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు రుక్మిణీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికైందన్నారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా క్రిమికీటకాలను నిర్మూలించే కీటక నాశకాలను ప్రకృతి సహజంగా లభ్యమయ్యే మొక్కల ఆకుల నుంచి, పేడ నుంచి ఐదు రకాల జీవ కీటక నాశకాలను తయారు చేసినట్లు పేర్కొన్నారు. వీటిని పిచికాకీ చేయడంతో క్రిమికీటకాలు నిర్మూలించబడి, తక్కువ ఖర్చుతో అధిక పంట రాబడిని పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ రుక్మిణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేశ్‌కుమార్, సమీరా, రమేశ్, శ్రీనివాస్, హేమంత్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలి

చిన్నశంకరంపేట, జనవరి 8: ఆయిల్‌పాం సాగుకు రైతులు ముందుకు రావాలని కంపెనీ టెక్నికల్ సలహాదారు డాక్టర్ రంగనాయకులు సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలోని రైతు వేదికలో ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆయిల్‌పాం సాగు చేసి అధిక లాభాలు గడించొచ్చన్నారు. ఆయిల్‌పాం సాగులో అంతర పంటలు సైతం సాగు చేసుకోవచ్చన్నారు. ప్రతి రైతు ఆయిల్‌ఫాంను సాగు చేసి భవిష్యత్తుకు బంగారుబాటలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీహెచ్ఎస్‌వో ప్రతాప్‌సింగ్, ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్, ఏఈవోలు ఆర్టికల్చర్ మండల ఫీల్డ్ ఆఫీసర్ సుజాత పాల్గొన్నారు.

ఎరువులకు డీడీలు కట్టిన సొసైటీ సిబ్బంది

ఎరువు బస్తాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్

చిలిపిచెడ్, జనవరి 8: సోమక్కపేట సొసైటీలో ఎరువుల కొరతపై స్పందించిన మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్ అందుకు డీడీలను కట్టించారు. బుధవారం నమస్తే తెలంగాణలో సోమక్కపేట సొసైటీలో ఎరువుల కొరత శీర్షికన వచ్చిన కథనానికి మండల వ్యవసాయాధికారి స్పందించి వెంటనే సొసైటీలో రికార్డులు, ఎరువులను పరిశీలించారు. అనంతరం మండలంలోని అంతారం, ఫైజాబాద్, చండూర్ ఫర్టిలైజర్స్‌లో ఎరువులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొసైటీలో, ఆగ్రో రైతు సేవా కేంద్రంలో డీడీలు కట్టకపోవడంతో ఎరువుల బస్తాలు రావడం లేదన్నారు. సొసైటీలో, ఆగ్రో రైతు సేవా కేంద్రంలో ఎప్పటికీ ఎరువులు, విత్తనాలు అందుబాటు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కేజీవీబీలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 8: జిల్లా కేంద్రంలోని కేజీబీవీలో సీఆర్టీ-బయోలాజికల్ సైన్స్, పీజీసీ ఆర్టీ-ఇంగ్లిష్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. తాత్కాలికంగా భర్తీ చేసేందుకు టెట్ అర్హత గల అభ్యర్థుల నుంచి తాత్కాలిక ఉపాధ్యాయులుగా పని చేయుటకు, సీఆర్టీ-బయోలాజికల్ సైన్స్ అభ్యర్థులు సంబంధిత మెథడాలజీలో బీఈడీ చేసి ఉండాలన్నారు. పీజీసీ ఆర్టీ-ఇంగ్లిష్ అభ్యర్థులు సంబంధిత మెథడాలజీలో బీఈడీతో పాటు ఇంగ్లిష్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని సూచించారు. అర్హతలు గల అభ్యర్థులు కేజీబీవీ విద్యాలయంలో ఈనెల 9, 10వ తేదీల్లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, జనవరి 8: మండలంలోని చిప్పల్‌తుర్తి కేజీబీవీలో ఖాళీగా ఉన్న పీజీసీఆర్‌టీ బోటనీ పోస్టుకు తాత్కాలికంగా భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్వేత ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్టుకు ఎమ్మెస్సీ, బీఈడీ అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు పాఠశాల కార్యాలయంలో ఈ నెల 9, 10వ తేదీల్లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

సింగూర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలి

చిలిపిచెడ్, జనవరి 8: సింగూర్ ప్రాజెక్టు నీటిని వెంటనే విడుదల చేయాలని చిలిపిచెడ్ మండల రైతులు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, చిలిపిచెడ్, చండూర్, చిట్కుల్ గ్రామాల రైతులు మంజీరా నదిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. మంజీరా నదిలో సాగు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే సాగు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంజీరా నదిలో ఎప్పటికీ సాగునీరు ఉండేదని రైతులు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ముందు మొదటి విడుత సాగు నీరు వచ్చిందని.. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం గొర్రె, బర్రెలకు కూడా నీరు విడుదల చేయడం లేదన్నారు. ఇప్పటికైనా సింగూర్ సాగు నీరు విడుదల చేయాలని చిలిపిచెడ్ మండల రైతులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, జనవరి 8: నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్టు నర్సింహులు, రాంపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య, బాల్‌రాజ్ ఇటీవలే మృతి చెందారు. బుధవారం బాధిత కుటుంబసభ్యులను బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు. మృతుడు బాల్‌రాజ్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుంట, నిజాంపేట పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి, బాల్‌రెడ్డి, మండల కో-అప్షన్ మాజీ సభ్యుడు గౌస్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు నాగరాజు, రవీందర్, రాములు, మహేశ్, నరేందర్, బాల్‌రెడ్డి, నగేశ్, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువులో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

రామాయంపేట, జనవరి 8: ఇంట్లో గొడవ జరగడంతో మనస్తాపం చెందిన వృద్ధురాలు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని డి.ధర్మారం గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నక్కని ఎల్లవ్వ(60) ఇంట్లో గొడవ జరిగింది. దీంతో మనోవేదనకు గురై చెరువు లో దూకింది. విషయం తెలుసుకున్న కుటుంబీకులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం చేరవేశారు. వెంటనే డి.ధర్మార